కర్నూలు | నంద్యాల వార్త

18 సెప్టెంబర్ 2025 గురువారం పేజీలు 4

మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం.. స్వస్త్ నారి శశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

కర్నూలు హాస్పటల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మహిళల ఆరోగ్యాన్ని బలోపేతం చేసి కుటుంబ సుభిక్షానికి పునాది వేయాలనే లక్ష్యంతో స్వస్త్ నారి శశక్త్ పరివార్ అభియాన్" అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిరంతరాయంగా కొనసాగనుంది.ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని, కుటుంబం సుభిక్షంగా ఉంటే సమాజం శక్తివంతమవుతుందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ అవగాహన శిబిరాన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలు తప్పక వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం కింద అనీమియా నివారణకు సంబంధించిన పరీక్షలు, సలహాలు, గర్భధారణలో తల్లీబిడ్డ ఆరోగ్యానికి అవసరమైన సూచనలు, ప్రసూతి అనంతర సంరక్షణలో అనుసరించాల్సిన వైద్య పద్ధతులు, స్త్రీ రోగాలపై అవగాహన సదస్సులు, చర్చలు జరగనున్నాయి.కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎన్ఈ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం సమాజానికి శక్తివంతమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెడితే కుటుంబంలో వైద్య సమస్యలు, ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి కె ఎంసి వైస్ ప్రిన్సిపాల్ డా. హరి చరణ్, జనరల్ సర్జరీ విభాగపు డా. మాధవి శ్యామల, పెథాలజీ హెచ్.ఓ.డి డా. బాలేశ్వరి, గైనిక్ హెచ్.ఓ.డి డా. సావిత్రి, ఇతర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది హాజరయ్యారు.

మెడికల్ కళాశాలలపై చంద్రబాబు కొత్తగా చేసిందేమి లేదు

- ఎంపి డా.బైరెడ్డిశబరి

నంద్యాల, సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి

రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలపై గత వైకాపా పాలనలోని పిపి భాగస్వామ్య జీవోను అమలు చేస్తున్నారని, కొత్తగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎలాంటిమార్పులు చేయలేదని, వైకాపా నాకులు రాద్ధంతంచేస్తుంటే ఒక డాక్టరుగా ప్రజలకు వాస్తవాలు వివరిస్తూ అసత్యప్రచారాలను నమ్మ వద్దని నంద్యాల ఎంపి, లోకసభ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డా.బైరెడ్డిశబరి సూచించారు.బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో దేశప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా పలు ఉచిత మెడికల్‌క్యాంపులు నిర్వహించగా ఎంపి ముఖ్యఅతిథిగా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆకాశంలో సగం, అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అభివృద్ధిలో మహిళలకు పిఎం నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్రప్రభుత్వం రూ. 8,500 కోట్లు మంజూరుచేసిందని, గత వైకాపా జగన్ పాలనలో కేవలం రూ.1400 కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిల్చారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండ రెండు రోజుల క్రితం నంద్యాల మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి విమర్శలు చేశారన్నారు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అంటే ఏమిటో తేడా తెలియకుండ ఎలా మాట్లాడుతారని అడిగారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తిచేసి పేద విద్యార్థుల వైద్య, విద్య పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపి కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరివిశ్వనాథరెడ్డి, కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంతో.. కుటుంబాలు బలోపేతం

: ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య

కర్నూలు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుందని ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏ క్యాంప్ లో ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు..ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను కూడా ఈరోజు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైనదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నా రన్నారు.. మన ఇంట్లో అందరూ తిన్న తర్వాతే అమ్మ భోజనం చేయడం అప్పుడప్పుడు మనం గమనిస్తూ ఉంటామని, అది కరెక్ట్ కాదని అందరూ కలిసి భోజనం చేయాలన్నారు. అమ్మల ఆరోగ్యనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తూ అందుకు పెద్ద పీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు మనం చూసుకుంటే మన జీవనశైలి విధానం లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ ద్వారా కూడా కొంత హెల్తీగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు.. ముఖ్యంగా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి అనే విషయం పై ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుందని బ్యాలెన్స్ డైట్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను పరిశీలించారు.. స్క్రీనింగ్ పరీక్షలకు సంబం ధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు.. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్, ఐసిడిఎస్ పిడి విజయ, డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళా, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, డి ఐ ఓ డా.నాగప్రసాద్, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

స్వస్త్‌నారీ- సశక్ పరివార్ అభియాన్ హెల్త్‌కేర్ సేవలు ఎంతో ఉపయోగం

- భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

మహిళా ఆరోగ్య సేవల కోసమే హెల్త్‌కేర్ క్యాంపు నిర్వహించడం జరిగిందని, అలాగే ఆళ్లగడ్డ నియోజవర్గంలోని ప్రతి మండలంలో హెల్త్ కేర్ క్యాంపులు నిర్వహించేలా కృషిచేస్తామని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ పుట్టిన రోజు సందర ్భంగా మహిళల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన స్వస్త్‌క్ నారీ సశక్ పరివార్ అభియాన్ హెల్త్‌కేర్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలో ఈహెల్త్ కేర్ సెంటర్ క్యాంపు పెట్టడం పట్టణ ప్రజలకు చాల ఉపయోగకరమన్నారు. అలాగే డాక్టర్లకు ఏ అవసరం ఉన్నా ఆళ్లగడ్డ డాక్టర్లే కాదు ఎక్కడి వారైనా సరే ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రికి సంబంధించి పరికరాలు ఏమైనా కావాలంటే మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత మంత్రులతో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడి తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత, డాక్టర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీపీఓలో విశ్వకర్మ జయంతి వేడుకలు

కర్నూలు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 న విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చన్నారు. వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణే విశ్వకర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విగ్రహాలతో.. రాజకీయం..!

- : స్థల కబ్జా చేసి.. విగ్రహం ఏర్పాటు చేసి
- : పార్టీ మారడమే.. పాపమా..?
- : కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలా.?
- : అధికారులు న్యాయం చేయాలంటున్న బాధితుడు

మన దేశంలో ఎందరో వ్యక్తులు అనేక మంచి పనులు చేసి, ఎందరికో స్ఫూర్తినిచ్చి, రాజకీయాలలో, సాహిత్యంలో, కళలలో పరిణతి సాధించి మహానుభావులు అయ్యారు. ఆ మహానుభావులను మనం గుర్తుంచు కోవడానికి ఎంచుకున్న అనేక మార్గాలలో ఒకటి వారి విగ్రహాల ప్రతిష్టాపన. ఒకప్పటి విగ్రహాలు చరిత్రను గుర్తు చేసేవి. ఇప్పుడు చరిత్రను తమకు తోచినవిధంగా ప్రకటించుకునే చర్యలలో భాగంగా విగ్రహాలను ఉపయోగిస్తున్నారు. అభివృద్ధికి చిహ్నాలుగా కూడా వాడుతున్నారు. పర్యాటక అభివృద్ధికి ఎత్తయిన విగ్రహాలు ప్రతిష్టిస్తున్నారు. కొందరు వ్యక్తిగత విగ్రహాలను, పాలాభిషేకాలను ప్రోత్సహిస్తున్న తీరుచూసి ఆశ్చర్యపోతున్నారు. కాకపోతే, ఈ మధ్య కాలంలో రాజకీయ అవసరాలకు విగ్రహాలను ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఒక్కప్పుడు ఈ పరిణామం సానుకూల దృష్టితో చూసిన రాజకీయ పార్టీలు, నాయకులు ప్రస్తుతం పోటీపడి దీనిని కలుషితం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి75 ఏండ్లకుపైగా అయింది. ప్రజలను ఏకం చేయడానికి స్వయం పాలన వంటి స్పష్టమైన లక్ష్యంతో ఆలోచన చేయకపోగా.. భారతదేశం అంటే ఏమిటి? ఎలా ఉండాలనే దానిపై పోటీ, వైరుధ్యభరితమైన ఆలోచనలు పాలకుల్లో ఉన్నాయి. అలాంటి సంఘటన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు తిరుమల్ రెడ్డి తెలిపిన పూర్తి వివరాల మేరకు..

ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

కడిమెట్ల గ్రామంలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నట్లు సర్వే నెంబర్ : 392లో గ్రామకంఠం భూమిలో 05 సెంట్లు తిరుమల రెడ్డి పేరుపై రెవిన్యూ అధికారులు రికార్డు ప్రకారం ఇవ్వడం జరిగింది. ఇందులో నాలుగు సెంట్లు లో మాత్రమే ఇళ్లు నిర్మించి సెంట్ స్థలం ఖాళీగా ఉంచుకున్నాడు. ఏళ్ల తరబడి మాజీ ప్రజాప్రతినిధి కుటుంబం వెంటే ఉండేవాడు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి. వి. జయ నాగేశ్వర రెడ్డి కడిమెట్ల గ్రామానికి వచ్చి పర్యటించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై టిడిపి పార్టీలో చేరినట్లు తెలిపారు . దీంతో మాజీ ప్రజాప్రతినిధి కుటుంబం నాపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు పాల్పడుతూ.. నా సెంట్ స్థలంలో రాత్రికి రాత్రే తన అనుచరులతో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఇదేమి దౌర్జన్యం నా స్థలంలో విగ్రహం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నిస్తే.. నీవు ఏవరికి చెప్పుకుంటావో చెప్పు కో అంటూ నన్ను బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఏళ్ల తరబడి లేని సమస్య ఇప్పుడు పార్టీ మారినందుకు నా స్థలంలో..

• వివరాలు 2లో

అక్రమ లేఔట్ వేస్తే.. కఠిన చర్యలు తప్పవు

హోళగుంద, సెప్టెంబర్ 17ప్రభాతవార్త:

అక్రమ లేఔట్ వేస్తే కఠిన చర్యలు తప్పవనీ కూడా చైర్మన్ సోమశిట్టి వెంకటేశ్వర్లు అన్నారు ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన లోని అక్రమ లేఅవుట్లను పరిశీలించినంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ హోళగుంద మండల కేంద్రంలో 13 అక్రమ లేఔట్ లు గుర్తించామని,90 రోజుల లోపు అప్రూవల్ పొందాలని, లేనిపక్షంలో అప్రూవల్ లేని లేఅవుట్లను వేసిన వారిపై కేసులను నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు కర్నూలు జిల్లా లోని దాదాపు 280 290 అక్రమ లే అవుట్లను గుర్తించామని తెలిపారు అనుమతి లేని లే ఔట్ లపై 6 డివిజన్ లలో డివిజన్ ల వారిగా పంచాయతీ కార్యదర్శులకు నియమ నిబంధనలతో కూడిన సూచనలను అందిస్తూ ఒక బుక్కు కూడా ఇస్తామని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు తమ తమ పంచాయితీ పరిధిలో అక్రమ లేఔట్లను గుర్తించి వాటిని లేఅవుట్లుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.ప్రజలు అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దని అన్నారు.నాన్ లే అవుట్ల యందు ప్లాటు కొనడం వల్ల త్రాగునీరు, వీధి దీపాలు,డ్రైనేజీ, బ్యాంకు లోన్ వంటి సదుపాయాలు పొందలేరని అన్నారు. దీనిపై పంచాయతీ పరిధిలో కరపత్రాలు, గోడపత్రికలు, మైకు ప్రచారాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో అధికారులు, కుడా చైర్మన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై విచ్చలవిడిగా అక్రమ లే అవుట్లను వేసి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చర్చించి అనుమతి, అప్రూవల్ లేని నాన్ లేఅవుట్లను లేఅవుట్లుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అనుమతి లేకుండా లేఅవుట్ లలో ప్లాట్లు వేసి సొమ్ము చేసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పార్టీలు,రాజకీయాలకతీతంగా ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి లేఅవుట్ అప్రూవల్ చేయించుకోవాలని అన్నారు.నిబంధనల ప్రకారమే ప్లాట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అమ్మాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు

ఏళ్లనాటి నిరీక్షణకు ఫలితం..ఉపాధ్యాయ నియామకం..!

"రాత్రింబవళ్లు చదివిన చదువుకు సార్థకత లభించింది..జిల్లాకు కొత్త ఉపాధ్యాయులు రానున్నారు..ఏళ్ల నాటి నిరీక్షణకు ఫలితం లభించింది.. ముఖ్యంగా ఉపాధ్యాయులు కావాలన్న కల నెరవేరింది..దీంతో వారి కళ్లల్లో ఆనందం కనిపించింది.. ఇప్పటికే పలు పాఠశాలలు టీచర్ల కొరతను ఎదుర్కొంటున్నాయి..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించి టీచర్ల కొరతను తీర్చేందుకు కృషి చేసింది.. ఇందులో భాగంగా మెగా డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఈ నెల 19వ తేదిన అంటే శుక్రవారం అమరావతిలో నియామక పత్రాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందజేయనున్నారు.. దీని కోసం వెలగపూడిలోని ర్రాష్ట్ర సచివాలయంలో అభినందన సభను ఏర్పాటుకు విద్యాశాఖ సన్నాహాలు చేయనుంది..

- జిల్లాలో 2,512 మందికి నియామక పత్రాలు..
- నిలిచిన 88 పోస్టుల భర్తీ ప్రక్రియ..
- జిల్లాల వారీగా శిక్షణా కార్యక్రమం..
- శిక్షణలోనే కౌన్సిలింగ్ నిర్వహణ..
- జిల్లాల నుంచి అమరావతికి అభ్యర్థులు..
- కొత్త టీచర్లు వచ్చేస్తున్నారు..

కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

జిల్లాలో 2,512 మందికి నియామకం పత్రాలు అందజేసారు..ముఖ్యంగా జిల్లాలో స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్జీటీలు, గురుకులాలు, మోడల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, టీజీటీ, పీజీటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు తోడుగా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిని అభినందన సభకు అనుమతిస్తారు..జిల్లాల నుంచి ఎంపిక చేసిన టీచర్లకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఇతర ప్రముఖులు నియామక పత్రాలు అందజేయనున్నారు"..

డిఎస్సీ 2025లో ఎంపిక అయిన ఉపాధ్యాయులు అక్టోబరు 3 నుంచి విధుల్లోకి చేరనున్నారు.. దసరా సెలవుల్లో ప్రాథమిక శిక్షణ అనంతరం వారికి నిర్దేశించిన పాఠశాలల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికే 19వ తేదిన వెలగపూడిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను తరలించేందుకు జిల్లా అధికారులు కసరత్తు ప్రారంభించారు..ముఖ్యంగా మేనేజ్‌మెంట్ల వారిగా ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మున్సిపల్, మున్సిపల్‌కార్పోరేషన్, ఏపి మోడల్ స్కూల్స్, వెల్ఫేర్, ఏపి రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ వంటి ఇతర మేనేజ్‌మెంట్లకు సంబందించిన సబ్జెక్టు వారీఆ ఎంపిక జాబితాలు విడుదలయ్యాయి.. ఏ పోస్టుకు ఎంపికయ్యారో తెలియజేస్తూ మాత్రమే నియామక పత్రాలిస్తారు.. ఎక్కడ పోస్టింగ్ అనే వివరాలు అందులో ఉందు.. నియామక పత్రాల జారీ తరువాత జిల్లాల వారీగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు.. దసరా సెలవుల అనంతరం శిక్షణ పూర్తి చేసి, కొత్త ఉపాధ్యాయుల్ని పాఠశాలలకు పంపేలా ఏర్పాట్లు చేస్తున్నారు..

ఎంపికైన అభ్యర్థుల తరలింపుకు విద్యాశాఖ కసరత్తు :

కర్నూలు జిల్లాలో తుది జాబితా ప్రకారం 2,512 మంది ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు.. వీరందరినీ 19న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన సభకు తరలించనున్నారు.. ఇందు కోసం ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది.. ఆయా జిల్లా కేంద్రాల నుంచి అభ్యర్థులను ప్రత్యేక బస్సుల్లో సభా వేదిక వద్దకు తరలిస్తారు.. సుమారు 16,347 మంది ఈ డీఎస్సీలో ఎంపిక అయ్యారు.. వారితో పాటు సుమారు 30 వేల మంది వరకు సభకు హాజరు అవుతారని అంచనా వేస్తున్నారు..

ప్రత్యేక శిక్షణ:

ఎంపికైన అభ్యర్థులకు పాఠశాలల నిర్వహణ, బోధన, పరిపాలన, ఇతర అంశాలపై జిల్లాల వారీగా శిక్షణ ఇవ్వనున్నారు..సెలవుల అనంతరం అక్టోబరు 3 నుంచి బడులలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.. జిల్లాలోనే ఈ శిక్షణ ఉండనుంది.. సెబ్జెక్టుల వారీగా సీనియర్ ఉపాధ్యాయులను రిసోర్సు పర్సన్‌లుగా వినినయోగిస్తారు.. వీరేగాక ఎస్ఈఆర్‌టీ ఫ్యాకల్టీ, రిసోర్సు పర్సన్‌లు శిక్షణ ఇస్తారు..ఈ నెల 22 లేదా 23 నుంచి దసరా సెలవుల్లో శిక్షణ ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు..ఇక శిక్షణలోనే కౌన్సిలింగ్ నిర్వహించి, పాఠశాలల కేటాయిస్తారని సమాచారం.. అయితే పాఠశాలల ఎంపికకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తారా.. లేక మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తారా అనేది ఇంకా స్పష్టత రాలేదు..

హిట్ అండ్ రన్ కేసులపై జిల్లా స్థాయి అధికారుల సమావేశం

కర్నూలు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:

సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు "హిట్ అండ్ రన్ కేసులపై బుధవారం డిస్ట్రిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్" నిర్వహించడం జరిగినది. కర్నూలు జిల్లాలో ఉన్న 76 హిట్ అండ్ రన్ కేసులకు గాను 21 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు చెప్పారు. నంద్యాల జిల్లాలో ఉన్న 37 హిట్ అండ్ రన్ కేసులకు గాను 11 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు తెలిపారు. మిగతా హిట్ అండ్ రన్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్యరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డిస్ట్రిక్ట్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటనారాయణమ్మ , నంద్యాల జిల్లా డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక్, నంద్యాల డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శివా రెడ్డి, కర్నూల్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారత్ చవాన్, నంద్యాల కర్నూలు డిటిఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున, ఆదిలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ సంధ్యా రెడ్డి, కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్, డీసీఆర్బి ఎస్ ఐ శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం మొదలగువారు పాల్గొన్నారు.

పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలి

పత్తికొండ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త:

పత్తికొండ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన తమ పరిధిలో చేయాలని డియస్పీ వెంకటరామయ్య అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో ఉన్న పత్తికొండ, తుగ్గలి,మద్దికెర, దేవనకొండ, ఆస్పరి, ఆలూరు,చిప్పగిరి పోలీసు అధికారులతో జిల్లా అదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టరతో సమావేశం నిర్వహించి కేసుల గురించి చర్చించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు జయన్న, పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధరణ కౌన్సిల్ సమావేశంలో రసభస

: 16సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మాకుడిని ఎలా తొలగిస్తారు అంటూ ఆగ్రహం : మున్సిపల్ కమీషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్, కౌన్సిలర్లు : ప్రజా అభివృద్ధిని గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా ఆజెండా తీర్మాణాలు.. : పనిచేసే కార్మికుల పోస్టులను లక్షలో అమ్మకాలకు పెడుతున్నారా..? : మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా

ఆత్మకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను గాలికి వదిలివేసి వార్డులలో నెలకొన్న ప్రజా అభివృద్ధిపై ఇష్టారాజ్యంగా ఆజెండా తీర్మాణాలు చేసుకుంటూ పట్టణ ప్రజల ఆరోగ్య జాగ్రత్తల కోసం పారిశుద్ధ్య పనులో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుడిని ఎలా తొలగిస్తారంటూ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబును సాదారణ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. కమీషనర్ తీరుపై కౌన్సిల్ బృందం ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 సంతవ్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుడిని ఎలాంటి కారణం లేకుండా తొలగించడంలో కార్మికుల పోస్టులను లక్షలో అమ్మకాలకు పెడుతున్నావా అంటూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో వర్షాకాలంలో ప్రజా సమస్యలు ఎన్నో ఉంటూ కొన్ని కాలనీలలో అధిక వర్షాలతో బురదలో, వర్షపు మురుగునీటిలో దుర్వాసనతో వెదజల్లుతున్న పట్టించుకోవడం లేదు. మరోవైపు వార్డుల పరిధిలో వీది కుక్కలు అధికంగా ఉండడంతో చిన్న పిల్లలను పెద్దలను భయపించే విదంగా కుక్కలు వెంటపడి ప్రజలను ఎక్కడ పడితే అక్కడ వీది కుక్కలు దాడులు చేస్తున్న ఎందుకు మౌనంగా మున్సిపల్ అధికారులు ఉన్నారని కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. పట్టణంలో ప్రధాన రహదారిపై ఆవులు రోడ్లపై ఉండడంతో ద్విచక్ర వాహనదారులపై ప్రజలపై ఎప్పుడు పడితే అప్పుడు దూసుకోని రావడం జరుగుతుందని అలాంటి వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ ప్రజలకు డ్రైనేజి కాల్వలు, రహదారులు రోడ్లు, కాలనీలు శుభ్రపరుస్తున్న కార్మికుల కడుపు కొట్టాలని చూస్తే సహించేదే లేదన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి కార్మికులు తమ విధులు నిర్వహించుకుంటూ ముందుకు వెళ్తూన్న నేపథ్యంలో తప్పుడు ఆలోచనలతో కాసులకు కక్కుర్తి విధులు నిర్వహిస్తున్న కార్మికుల పోస్టులను తొలగించే ప్రయత్నం చేస్తే తీవ్రమైన పరిణామాలు చేటు చేసుకుంటున్నాయని కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ అధికారులకు ఘాట్‌గా హెచ్చరికలు జారీ చేశారు. వార్డు కౌన్సిలర్లు గౌస్‌లాజం, హరిప్రసాద్, మారుబోతుల విజయ్‌కుమార్, సుల్తాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు శకునాల తిరుపతయ్య, సుగునమ్మ, రంగస్వామి, బోయలక్ష్మమ్మ, బోయ పార్వతి, మున్సిలప్ సిబ్బంది, పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించనిచో చర్యలు - డిడిఓ అన్వర్‌బేగం

పగిడ్యాల, సెప్టంబరు 17, ప్రభాతవార్త : సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించనిచో చర్యలు తీసుకుంటామనీ ఆత్మకూరు డిడిఓ అన్వర్‌బేగం హెచ్చరించారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నె హ్రూనగర్ సచివాలయం -1 ను బుధవారం డిడిఓ అన్వర్‌బేగం తనిఖీ చేశారు. డిడిఓ అన్వనర్‌బేగం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా సచివాలయ సిబ్బంది సచివాలయానికి తాళం వేయకుండా వెళ్లిపోవడంతో గ్రామస్తులు రాత్రి తాళం వేసిన సంఘటన సంచనం మారింది. ఆత్మకూరు డిడిఓ అన్వర్‌బేగం స్పందించి సచివాలయాన్ని సందర్శించారు. ఎందుకు తాళంవేయలేదు అందుకు కారణముపై ఆరాతీశారు. సంఘటనపై పగిడ్యాల ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్ సిబ్బందికి మెమో కూడా ఇవ్వడం జరిగింది. అయితే నేరుగా డిడిఓ సచివాలయం సందర్శించిన సందర్భంగా సిబ్బందితో అమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలనీ, స్థానికంగా ప్రజలకు అందుబాటులోవుండాలన్నారు. ఈలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామనీ డిడిఓ హెచ్చరించారు. కౌసల్య ప్రభుత్వ సర్వేలను కూడా త్వరితగతిన పూర్తిచేయాలనీ సిబ్బందికి సూచించారు. ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

27 నుంచి దేవరగట్టు బన్నీ ఉత్సవాలు..

– ఉత్సవాల గోడపత్రికలను విడుదల చేసిన అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు

ఆలూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త; రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు దసరా బన్నీ ఉత్సవాలు ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య అన్నారు. బుధవారం నాడు ఉత్సవ నిర్వహణ గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను వారి చేతులమీదుగా విడుదల చేయించారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, ఆలూరు ఎస్ఐ మహబూబ్‌బాషా, హోళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ బన్నీ ఉత్సవాలను ప్రతిఒక్కరూ కుటుబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో ్రరశాంగా జరుపుకోవాలన్నారు. మల్లికార్జున, నరసానాయక్, డాక్యానాయక్, రాజాగౌడ్, నెరణికి, కొత్తపేట, నెరణికితండా గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రైతులను అడ్డం పెట్టుకొని వైసిపి రాజకీయాలు చేయడం తగదు

పత్తికొండ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: రైతులను అడ్డం పెట్టుకొని వైసిపి రాజకీయాలు చేయడం తగదని మార్కెట్ యార్డు చైర్మన్ ఆలంకొండ నబిసాహెబ్ అన్నారు. బుధవారం స్తానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సాధారణగా సెప్టెంబరు నెలలో తగ్గుతుంటాయని, అధిక వర్షాల వలన ఈ నెల 14,15,16 తేదీలలో టమోటా ధర తగ్గిందన్నారు. టమోటా ధర తగ్గడంతో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించగా సి.ఎం. వెంటనే స్పంధించి టమోటా కిలో రూ.8 లతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. గత రెండు రోజులుగా టమోటా ధర మార్కెట్లో నిలకడగా ఉందన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్ కూడా ఇవ్వలేదన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న 128 మంది రైతు కుటుంబాలకు రూ.5 కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో జమ చేశామన్నారు.అన్నదాత సుఖీభవ 54 మండలాల్లో ఆరు లక్షల మంది రైతులకు టిడిపి ప్రభుత్వం జీరో వడ్డీ ఇచ్చిందని, హాంద్రీనీవా ప్రాజెక్టు పెడింగ్ పనులకు రూ.వెయ్యి కోట్లు విడుదల కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఆసియా ఖండలోనే హాంద్రీనీవా ప్రాజెక్టు చాల పెద్దదని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్‌గా అమలు చేశారన్నారు. అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతర కృషి చేస్తుందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం రైతులను విస్మరించడంతోనే ప్రతిపక్ష హోదాకూడా లేకుడా 11 సీట్లకే ప్రజలు పరిమితి చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు సి.ఎం.చంద్రబాబును విమర్శించే అర్హత లేదని, ఇప్పటికైన రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం తగదని ఆయన తెలిపారు. నాయకులు రంగశాలి, శ్రీరాముడు, పక్కీరప్ప, మార్కెట్‌యార్డు కార్యదర్శి కార్లేష్ పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ ముందు జరిగే డప్పుల ఆందోళనను జయప్రదం చేయండి

– ఏపీడీకేఎస్ పిలుపు

మంత్రాలయం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త; డప్పు కళాకారుల సమస్యలపై ఈనెల 22న కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీడీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ పిలుపునిచ్చారు. బుధవారం మంత్రాలయం మండలకేంద్రంలోని స్కూల్ ఆవరణలో డప్పు కళాకారుల మండల జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం నాయకులు మారెప్ప అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా నేటికీ డప్పు కళకారుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యిందన్నారు. పెన్షనన్‌అర్హత కలిగిన డప్పు కళాకారులంతా ఆన్‌లైన్ కోసం ఎదురు చూస్తున్నా.. ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. పెన్షన్ ఆన్‌లైన్ విడుదల చేయడంతోపాటు పెన్షన్ వయస్సును 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. డప్పు పెన్షన్ రూ.7 వేలకు పెంచాలని, డప్పు కళాకారులు అందరికీ ఉచితంగా డప్పు గజ్జలు, డ్రెస్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 22న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. డప్పు కళాకారులంతా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. 18 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఇప్పటికైనా మా సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఏపీడీకేఎస్ నూతన మండలాధ్యక్షులుగా ఇజ్రాయిల్, మండల కార్యదర్శిగా మారెప్ప, ఉపాధ్యక్షులుగా గర్జి అంజి, సుంకేశ్వరి శాంతరాజు, సహాయ కార్యదర్శులుగా సూగూరు నరసప్ప, సింగరాజనహల్లి హుసేనప్ప, బూదూరు ఈరన్న, కమిటీ సభ్యులుగా సూగూరు దావీదు, లచ్చుమర్రి స్వామప్ప, సింగరాజనహల్లి బాబు, చట్నీహల్లి గోవిందు, కళ్లదేవకుంట ఇసాక్, చిలకలడోణ పెద్దరంగన్నలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, కాటికాపరుల సంఘం మండల కార్యదర్శి సురేష్, చర్మకారుల సంఘం నాయకులు వీరేష్ పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలను, కళాశాలను తనిఖీచేసిన రాష్ట్ర బృందం

బనగానపల్లె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

బనగానపల్లె పట్టణ సమీపంలో వున్న రవ్వలకొండపై కొనసాగుతున్న ఆదర్శపాఠశాలలో మరియు కళాశాలను రాష్ట్ర తనిఖీ బృందం ఏఎంఓ కృష్ణవేణి, ఏఏఎంఓ సలీం బాష బుధవారం తనిఖీచేశారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థుల సామార్థ్యాలనునోట్ బుక్కులను విద్యాశక్తి ప్రొగ్రామ్, జేఈఈ నీట్ తరగతుల అమలుతీరు పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. పదవతరగతి, ఇంటర్‌లో నూరుశాతం ఉత్తీర్ణతసాధించాలని విద్యార్థుల హాజరును మెరుగుపరచాలని సూచించారు. విద్యాశక్తి ప్రొగ్రామ్ అమలుతీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసి ఉపాధ్యాయులను అభినందించారు. వందశాతం పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థులను వారికి బ్యాడ్జిలను అందజేస్తున్న కార్యక్రమం బాగుందని ప్రిన్సిపాల్ రామలక్ష్మీని అబినందించారు.

మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

– తెర్నెకల్‌లో స్వస్థ నారి శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

దేవనకొండ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త;

మండలంలోని తెర్నెకల్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వస్థ నారి శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం తెర్నెకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అరుణజోయతి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్‌అరుణ్కుఉమార్, స్థానిక నాయకులు చిన్నరాముడు, నాగేష్ కలిసి ప్రారంభించారు. సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలకు ప్రత్యేకంగా వైద్య ఆరోగ్య పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించు కోవాలన్నారు. వైద్యాధికారి అరుణజ్యోతి మాట్లాడుతూ ఔట్ పేషెంట్ సేవలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సీడీ వ్యాధుల స్క్రీనింగ్, పోషకాహారంపై ఆరోగ్య విద్యాబోధన, అలాగే రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌పై అవగామన కల్పించారు. మహిళలు తప్పకఉఉడా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి రంగస్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ ఉ, సూపర్‌వైజర్ మద్దిలేటి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

హిందీ భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నందికొట్కూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు హిందీ బాషా పరిజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని, హిందీ భాషా రాజ్యాంగంలో ఒక స్థానం అని కర్నూలు ఉస్మానియా కళాశాల హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్.షేక్ సలీంభాషా తెలిపారు. బుధవారం స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ కే.రంగముని అధ్యక్షతన హిందీభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.షేక్ సలీంబాషా మాట్లాడుతు హిందీభాషా నేర్చుకోవడం వలన దేశంలో ఎక్కడైన ఏ ఉద్యోగములలో నైనా రాణించ వచ్చునని ఆయన హిందీ భాషా యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. హిందీ భాష అధ్యాపకులు కే.ఖాజా హుస్సేన్ మాట్లాడుతు హిందీ భాషా ఎంతో మధురమైందని, హిందీ భారత్ మాతా కి లలాట్ కీ బింది అనే కవిత వినిపించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.రవి, అధ్యాపకులు డా.బి.పరిమళాదేవి, డా.అన్వర్ హుస్సేన్, సి.బాస్కర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం

– మార్తోమా మిషన్ ఆర్‌డీ బిషప్ థామస్ మార్ తిమోతియస్ ఎపెక్స్

– విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం...

మంత్రాలయం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ;

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మార్తోమా మిషన్ లక్ష్యమని సెయింట్ మార్తోమా మిషనన రాయలసీమ డయాసిస్ బిషప్ రెవ.థామస్ మార్ తిమోతియస్ ఎపెక్స్ అన్నారు. బుధవారం మండలంలోని మాధ వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన హాస్టల్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముదుగా బిషప్‌కు పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మట్లాడుతూ టెక్నా కంపెనీ యాజమాన్యం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ నిర్మా ణానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమ న్నారు. ప్రతిఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కరస్పాండెంట్ జాన్‌బి జాకబ్, సెబీ, రవికుమార్, ఆనంద్, జాన్‌సన్, జాకబ్ పాఠశాల స్బిబంది పాల్గొన్నారు.

ఆదోని మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకుల భిక్షాటన

– ప్రభుత్వమే మెడికల్ కళాశాలను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

ఆదోనిలీగల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త;

ఆదోని మెడికల్ కళాశలను ప్రయివేటీకరణను చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు భిక్షాటన చేశారు. ఆదోనిలోని మున్సిపల్ మెయిన్ రోడ్డులో అర్ధనగ్నంగా రోడ్డుపై పాదాచార్లను దుకాణదారుల నుంచి భిక్షాటన చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ మాట్లాడారు. ప్రభుత్వ ధనంతో నిర్మించిన కళాశశలను నిర్వహణ కోసం ప్రయివేట్‌కు అప్పజెప్పడం ప్రభుత్వానికి తగదన్నారు. 80 శాతం కళాశాల నిర్మాణం జరిగిందని, కొంతవరకు నిధులు కేటాయిస్తే పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రభుత్వం ప్రారంభిస్తే సరిపోతుందన్నారు. అలాగాకుండా ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెబితే మెరుగైన వైద్యం పేదలకు అందని పరిస్థితిగా మారుతుందన్నారు. ఇప్పటికే వంద కి.మీ. దూరంలో ఉన్న కర్నూలుకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెరుగైన ప్రభుత్వ వైద్యం కావాలంటే కర్నూలు జనరల్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆదోనిలో కళాశాల నిర్మాణం పూర్తి అయితే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి స్థాయి పెరిగి ప్రొఫెసర్లు వైద్యులు ఇక్కడికి వస్తారన్నారు. ్రరభుత్వమే కళాశాల నిర్మాణం చేసి త్వరలోనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమాకాంత్, చిరు, రాజు, మహేష్, భరత్, అలీబాష, దేవరాజు, ఆజీ, వీరేష్ పాల్గొన్నారు.

సీఐటీయూ పట్టణ మహాసభల్లో కార్మిక హక్కులకై ఉద్యమించాలి

– సీఐటీయూ నాయకుల డిమాండ్

ఆదోనిలీగల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త;

ఆదోని పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ 12వ మహాసభలు బుధవారం మహానందరెడ్డి ప్రాంగణంలో జరిగాయి. ఈ సందర్భంగా మహాసభల జెండాను సీఐటీయూ సీనియర్ నాయకులు పి.ఈరన్న ఆవిష్కరించారు. అనంతరం మహాసభల ప్రారంభ ఉపన్యాసం బి.రామాంజనేయులు, మహాసభలు అధ్యక్షులుగా తిప్పన్న, వెంకటేశులు, సరోజమ్మ, కార్యదర్శిగా పి.ఎస్.గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గతంలో ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ ద్వారా కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మిక చట్టాలను పగడ్బంఱగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాల చట్టం ్రరకారం వేతనాలు ఇవ్వాలన్నారు. వివిధ కాంట్రాక్ట్ అవట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అంగన్‌వాడీ, ఆశావర్కర్ల స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులందరీ ఐక్యమత్యంగా హక్కుల రక్షణ కోసం మహాసభల సందర్భంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠ, శివ, రంగ, పెద్ద నాగరాజు, ఉరుకుందప్ప, కిష్టప్ప, ఆటో హనుమంతు, మనోహర్, రాష్ట్ర రంగాలైన అంగన్‌వాడీ, ఆశా, మున్సిపాలిటీ సోమన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విగ్రహాలతో.. రాజకీయం..!

(మొదటి పేజీ తరువాయి) : వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసి కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. ఈ సంఘటన పై రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు కూడ చేసినట్టు తెలిపారు. కావున జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు స్పందించి నాకు న్యాయం చేసి నాకు రక్షణ కల్పించాలని కోరడమైనది. ఏలాంటి అనుమతులు ఇవ్వలేదు.. శేషఫణి తహశీల్దార్‌ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని నా దృష్టికి వచ్చింది. అయితే విగ్రహ ఏర్పాటుకు ఏలాంటి అనుమతి ఇవ్వలేదు. అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు ముందుగా మునిసిపల్ కమిషనర్, పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖల నుంచి అనుమతులు పోందాల్సి ఉంది. కావున తిరుమల్ రెడ్డి స్థలంలో విగ్రహ ఏర్పాటుకు ఏలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు.

అంధ విద్యార్థులకు చేయూత

వెలుగోడు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

సోచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న అంద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పట్టణంలోని లిటిల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు, చిన్నారుల చేయూత నంధించారు. ముదుగా పాఠశాలలో ఫౌండడేషన్‌కు చెందిన అధ విద్యార్థులు సాంస్కృత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు భంధువుల నుండి సేకరించిన రూ.61,286లను ఫౌడేషన్ ప్రతినజుదులకు పాఠశాల కరస్పాండెట్ డా.ఎం.ఎఫ్.ఇమ్మానియేల్, ఏవో విశ్రాంత హెచ్ఎం అనిల్, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూరుల్ అమిన్, రిచి పాల్గొన్నారు.

సిపిఎం మహిళా విశాలాక్షికి ఘన నివాళులు

తుగ్గలి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కామ్రెడ్ ఈశ్వర్‌రెడ్డి కోడలు సిపిఎ మహిళా నాయకురాలు కే.విశాలాక్షి ప్రతమ వర్ధంతి సంధర్భంగా ఆమె సమాధి వద్ద సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు, భంధువులు వక్తలు మాట్లాడుతు పేద ప్రజల అభివృద్ధి కోసం ఆమె ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉప్పర్లపల్లె సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనువాసరెడ్డి పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించండి

ఉయ్యలవాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

ఉయ్యలవాడ మండలంలో ఉన్న ఆదర్శపాఠశాలలో బాల్‌ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు తరగతిలో బోధించే పాఠాలు అర్థంకాకపోతే బాల్‌ల్యాబ్‌లో ఏర్పాటుచేసిన ట్యాబ్‌లలో చూసి విద్యార్థులు సులభతరంగా పాఠాలు అర్థం చేసుకునేలా విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ప్రతి పాఠశాలలో బాల్‌ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంజరిగిందని ఆయనతెలిపారు. ఈల్యాబ్‌ల ద్వారా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతోగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి.

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

పట్టణం లో 23 వార్డు నందు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏ ఈ ప్రసన్న కుమార్ కు టీడీపీ 23వ వార

మంచి ఆహారం ద్వారానే ఆరోగ్యం సాధ్యం..

– ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు.. – నెల రోజుల పాటు పోషణ ఆహారంపై అవగాహన సదస్సులు..

కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : ప్రతి మహిళ యుక్త వయసు నుండే మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యం సాధ్య పడుతుంది.. ఇందుకోసం ప్రతి రోజు తాజా కూరగాయలు, ఆకుకూరలను ఆహారంతో పాటు తీసుకంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయినీలు అన్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కోసిగిలోని 13వ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. 13వ సెంటర్ అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో కోసిగి మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సూపర్ వైజర్లు మాట్లాడుతూ బయట దొరికే ఆహారం తిని ఆరోగ్య సమస్యలకు గురవుతు న్నారని, అలా కాకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు పిల్లలకు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార అందిస్తున్నప్పటికీ చాలా మంది సమయం లేక మరి కొంతమంది మూఢ నమ్మకాలతో ఇంకొందరు అశ్రద్ధతో పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆహారాన్ని తీసుకోలేక సద్వినియోగం చేసుకోలేక పోతున్నారన్నారు.. దీంతో వీరికి రక్త హీనత, పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, ఈ పరిస్థితి అధిగమించేందుకే ఉన్నతాధికారులు, ఈనె 17వ తేది నుండి అక్టోబరు 16వ తేది వరకు పోషకాహార మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా బలాన్ని ఇచ్చే పదార్థాల తయారీ తక్కువ, కాలానుగుణంగా లభించే పండ్లపై అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగులు, సజ్జలు, కొర్రలు, అటుకులు, బాలామృతం తదితర వాటితో ఎలాంటి పదార్థాలు తయారు చేసేవిధంగా కాలానుగుణంగా లభించే పండ్లు తినేలా సూచనలు చేసారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం.ఉమామహేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు, హెప్సిబారాణి, శైలజా, లూసమ్మ, జ్యోతి, నాగలక్ష్మి, దేవి, నాగవేణి, మణి, లత, భీమలింగమ్మ, రాములమ్మ, సువర్ణ, గట్టు పద్మ, మద్దమ్మ, యూ,పద్మ, వెంకటమ్మ, శశిరేఖ, నాగరత్న, పాల్గొన్నారు..

వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి..

– కర్ణాటక ఎంపీ తుకారాం – బ్రిడ్జి నిర్మాణం కోసం బళ్లారి ఎంపీని కలిసిన గూళ్యం గ్రామస్తులు

– అక్టోబర్ 9న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ఎంపీ

హాలహర్వి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ; గూళ్యం గ్రామ సమీపంలోని ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులో ఉండే వేదావతి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ గూళ్యం గ్రామస్తులు మాజీ ఎంపీపీ గాదిలింగప్ప, లింగరాజు, సోమలింగప్ప, నాగప్ప, మల్లికార్జున తదితరులు బుధవారం బళ్లారిలో ఎంపీ తుకారాంను, బళ్లారి ఎమ్మెల్యే భరత్‌రెడ్డిని, కంప్లీ ఎమ్మెల్యే గణేష్‌బాబును కలిసి విన్నవించారు. వేదావతి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదావతి నది ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో ఉందని తెలిపారు. పుణ్యక్షేత్రమైన గూళ్యం గ్రామంలో వెలిసిన శ్రీ గాదిలింగేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ వందలాది మంది భక్తులు కర్ణాటక నుంచి వస్తున్నారని తెలిపారు. గూళ్యం గ్రామానికి రోడ్డుమార్గం లేక పోవడంతో భక్తులు వేదావతి నదిలో వ్యయప్రయాసాలతో సుమారు రెండు కి.మీ. దూరం నడుచుకుంటూ దైవ దర్శనం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. వర్షాకాలంలో వేదావతి నదికి భారీగా వరదనీరు వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పుట్టి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గతంలో కర్ణాటక మంత్రిగా ఉన్న శ్రీరాములు, కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిలకు కూడా వేదావతి నదిపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇంతవరకు వారి హామీ నెరవేరలేదని వాపోయారు. వేదావతి నదిపై వంతెన నిర్మాణం చేస్తే ఆంధ్ర, కర్ణాటక గ్రామాల ప్రజలు అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. వేదావతి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని వారు కర్ణాటక ఎంపీ, ఎమ్మెల్యేలను కోరారు. ఈ విషయంపై బళ్లారి ఎంపీ తుకారామ్, బళ్లారి, కంప్లీ ఎమ్మెల్యేలు భరత్‌రెడ్డి, గణేష్‌బాబులు మాట్లాడుతూ వేదావతి నదిపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అక్టోబర్ 9న వేదావతి నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు.

22 నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈఏడాది ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరిష్‌బాబు తెలిపారు. ఈనెల 22వ తేది నుండి అక్టోబరు 3వ తేది వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈఏడాది విశేషంగా 11 రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు రావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్యసంఘం నాయకులు కమిటీ సభ్యులు దసరా పండుగ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈనెల 22న శ్రీరాజేశ్వరీ అమ్మవారి అలంకారం, 23న శ్రీఅన్నపూర్ణదేవి 24న శ్రీగాయత్రీదేవి, 25న శ్రీబాలత్రిపుర సుందరీ, 26న తోట ఉత్సవం, శ్రీలలిత పరమేశ్వరీ అమ్మవారి అలంకారం, 27న శ్రీమహాలక్ష్మీదేవి, 28న శ్రీశారదాదేవి, 29న మూలనక్షత్రం శ్రీ సరస్వతీదేవి అమ్మవారి అలంకారాలలో, 30న శ్రీదుర్గాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీమహిషాసుర మర్ధినిదేవిగా, అక్టోబరు 1న శ్రీదుర్గాదేవిగా, 2న దసరా సందర్భంగా శ్రీవిజయలక్ష్మీదేవి అలంకారాలలో 3న పాన్పుసేవ అలంకారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవిప్రకాష్, టంగుటూరి ప్రసాద్‌రావు, ఉపాధ్యక్షులు పేరూరు విజయ్‌కుమార్, నిచ్చెనమెట్ల రామయ్య,గుండా నాగప్రదీప్, అలవాల శివచరణ్, ప్రధాన కార్యదరి శ్రీ సూర్య గోవిందరాజులు, సహాయ కార్యదర్శి చాటకొండ పోలయ్య, లగిశెట్టి సుబ్రమణ్యం, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వేపాకుల శ్రీనివాసులు, పువ్వాడి సురేంద్రకుమార్, జూటూరు మోహన్‌రావు, ఉప కోశాధికారి గాధంశెట్టి గణేష్, దొంతు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రక్తదాతలే ప్రాణదాతలుగా నిలుస్తారు

కర్నూలు విద్య, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః రక్తదాతలే ప్రాణదాతలుగా నిలుస్తారని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగంతో పాటు అఖిల భారతీయ తెరావత్ యువ పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి కర్నూలు వారు కూడ కార్యక్రమంలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. యువతలో రక్తదానం పట్ల మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు రక్తదానం గురించి ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికి ప్రజల్లో ఇంకా రకరకాల అపోహాలునా న్నయన్నారు. ఈదిశగా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలకు రూపకల్పన చేయాల్సిందిగా వర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగానికి ఆచార్య బసవరావు దిశానిర్దేశం చేశారు. రక్తదానం చేసిన వర్శిటి సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. యువత రక్తదాతలుగా మారి ప్రాణదాతలుగా నిలవాలని వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈకార్యక్రమంలో చేపట్టినట్లు వర్శిటి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.పి నాగరాజు తెలిపారు. శిబిరంలో మొత్తం 27 మంది రక్తదానం చేసినట్లు, 167 మంది బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వర్శిటి ఎన్ఎస్ఎస్ ప్రొ గ్రామ్ అఫీసర్లు డా.కె వెంకటరత్నం, డా.బి విజయుడు, డా.నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి చేయూత ఇవ్వడమే మానవత్వం

కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : ఆపదలో ఉన్న వారికి కాస్తా చేయూతను ఇచ్చి వారి ఉన్నతికి సాయం అందిస్తే అది మానవత్వమవుతుందని మంత్రాలయం నియోజకవర్గ బిజేపి ఇంచార్జీ నల్లగౌను విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి 75వ జన్మదినం సందర్భంగా ఆయన తన పరివారంతో కలసి కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు అందించారు. జెబియం పాఠశాలలో హెచ్ఎం రాజమౌళి ఆధ్వర్యంలో బడి పిల్లల మధ్య కేక్‌ను కట్ చేసి పిల్లలకు అందించారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, టెక్నాలజీ పెరిగిపోవడంతో పాటు విదేశాల్లో సైతం భారతదేశ ఖ్యాతి చాటి చెప్పాడన్నారు. అంతేకాక ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందించి చేయూతను ఇస్తే అదే మానవత్వమని పించుకుంటుందన్నారు. స్థానిక రేణుక ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలు కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. బిజేపి మండల అధ్యక్షులు గొళ్ల వీరారెడ్డి, కో-కన్వీనర్ చిరుతపల్లి ఈరన్న, జిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు గుడికల్ రమేష్, మానస మెడికల్ బసవరాజు, ప్రధాన కార్యదర్శి బుల్లి లక్ష్మన్న, బందేష్, గిరీష్, దర్గా మైబు, నాగరాజు, పాల్గొన్నారు..

చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..!

వైసీపీ మండల యూత్ కన్వీనర్ సాయి కిరణ్ రెడ్డి

పెద్దకడబూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 19న శుక్రవారం యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో చేపట్టే చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసీపీ యూత్ మండల కన్వీనర్ ఆర్ సాయి కిరణ్ రెడ్డి విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్ బాషా లు అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో గత వైసిపి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న వాటిని పట్టించు కోకపోవడం సిగ్గుచేటు అన్నారు దాదాపు 60 నుండి 80 శాతం పూర్తయిన మెడికల్ కాలేజీ లను సకాలంలో నిర్మాణాలను పూర్తి చేయకుండా వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పడం దారుణమ న్నారు. దీనికి నిరసనగా విద్యార్థి, యువత రేపు ఆదోని మెడికల్ కాలేజ్ దగ్గర జరిగే నిరసన కార్య క్రమంలో పెద్దకడబూరు మండల పరిధిలో ఆయా గ్రామాల నుండి వందలాదిమంది తరలిరావాలని వారు కోరారు సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యా వ్యవస్థ గాడి తప్పిందని విమర్శించారు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్న కూటమి ప్రభుత్వం ఆలోచనలను తక్షణమే నిర్మించుకోవాలని లేకపోతే విద్యార్థి యువత తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

సురవరం బాటలో నడవడమే ఆయనకు పార్టీశ్రేణులు ఇచ్చే నివాళి

– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేనివనజ – నంద్యాలలో ఘనంగా సురవరం సంస్మరణసభ

నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి : సురవరం బాటలో నడవడమే ఆయనకు పార్టీశ్రేణులు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలుఅక్కినేని వనజ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాలలో సిపిఐ మాజీ జాతీయప్రధాన కార్యదర్శిమాజీ ఎంపి సురవరం సుధాకరరెడ్డి సంస్మరణసభ బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అధ్యక్షతన జరిగిన సంస్మరన సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.రామాంజనేయులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్, మాజీ జెడ్‌పిటిసి సూర్యనారాయణరెడ్డి, సాగునీటిసాధన సమితి వ్యవస్థాపకులు బొజ్జాదశరథరామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, సిపిఐ సీనియర్‌నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, భగత్‌సింగ్ గ్రంథాలయ చైర్మన్ శంకరయ్య, మైనార్టి నాయకులు అబ్దుల్‌సమద్, జేఏసి నాయకులు షణ్ముఖరావు, ఎఐటియుసి జిల్లాకార్యదర్శి సుంకయ్య,ఎస్డిపిఐ జిల్లా కార్యదర్శిఏజాస్, ఎఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి పులికొండన్న, మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, మహిళాసమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ సురవరం దేశరాజకీయాలను ఔపాసన పట్టిన వ్యక్తి అని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సమయంలో యువజన, విద్యార్థి సంఘాలను తీర్చిదిద్దేందుకు కృషి చేశారన్నారు. 15శాతం మంది మహిళలు ఉండేలా అప్పట్లోనే ఆయన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. దేశ రాజకీయాలపై స్పష్టమైన అవగాహన కలిగిన నాయకుడని ఆమె అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి గొప్ప జాతీయ నాయకుడని కొనియాడారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతారని, చిన్న సమస్యలు ఉన్నా ఎలుగెత్తిచాటే గొప్పస్వభావం కమ్యూనిస్టులందన్నారు. సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి మాట్లాడుతూ యువతను కమ్యూనిస్టులో చేర్చుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రమేష్‌బాబు, భార్గవ్, టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ప్రజానాట్య మండలి రాష్ట్రనాయకులు ఆర్.పిచ్చయ్య, కళాకారులు శివయ్య, పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

– పశువైద్యాధికారి భాస్కర్

పాములపాడు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కొరకు రైతులు తప్పనిసరిగా నాలుగు నెలలు దాటిన పశువులంన్నింటికి టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. బుధవారం మండలంలోని కంబళ్ళపల్లె గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వ్యాధిపట్ల అవగాహనకల్పించారు. టీకాలు వేసినట్లయితే పాడిపశువుల్లో వ్యాధిని అరికట్టి పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్వీకరించవచ్చని తెలిపారు. ఎద్దుల్లో రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. లెగదూడల మరణాన్ని నివారించి ఆరోగ్యంగా ఉండడానికి టీకాలు ఉపయోగపడతాయన్నారు. రైతులు పశుగ్రాసం పెంచుకునేందుకు 75 శాతం సబ్సిడి విత్తనాలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ విత్తనాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15 ఆవులు, ఎద్దులకు 225 గెదేలకు, దూడలకు టీకాలు వేసినట్లు తెలిపారు. పశువైద్యసిబ్బంది స్వాతి, విజయమ్మ, కవిత, నాగేశ్వర్‌రావు, తిరుమలేష్, మున్వర్‌బాషలు పాల్గొన్నారు.

వాహనమిత్ర పథకానికి అర్హులైన వారు దరఖాస్తుచేసుకోవాలి

– ఎంపిడిఓ సుబ్రమణ్యం

రుద్రవరం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : వాహనమిత్ర పథకం 2025కు గాను అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం బుధవారం తెలిపారు. సంక్షేమపథకంలో భాగంగా ఎపి ప్రభుత్వం వాహనమిత్ర పథకం 2025 ద్వారా ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్‌డ్రైవర్లకు రూ.15వేల ఆర్థికసాయం మంజూరు చేస్తుందన్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో నివాసముంటున్న ఆటో డ్రైవర్లు ఈనెల 17 నుంచి 19వరకు ఆయా గ్రామాల పరిధిలోగల గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు దరఖాస్తుఫారం,ఆదార్‌కార్డు, రేషన్‌కార్డు,డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన ఆర్‌సి, ఇన్సూరెన్సు పత్రాలు అందజేయాలన్నారు.వాహనంపై ఎటువంటి చలాన్లు పెండింగ్‌లో ఉండరాదన్నారు. 2023 సంవత్సరం ప్రభుత్వం ద్వారా లబ్దిపొందిన ఆటో డ్రైవర్లు కొత్తగా దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని, ఈకెవైసి వెరిఫికేష్ పూర్తి చేసుకోవలిసి ఉంటుందన్నారు. వాహనమిత్ర పథకాన్ని అర్హులైన ఆటోడ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

అనారోగ్యంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు మృతి

– నివాళులు అర్పించిన తెదేపా, వైకాపా, ఆర్యవైశ్యసంఘం నాయకులు..

వెల్దుర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యసంఘం నాయకులు,వ్యాపారవేత్త సముద్రాల వెంకటేశ్వర్లు ఈనెల16న మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు.కుటుంబసభ్యుల వివరాల మేరకు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైన ఇతన్ని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు.అక్కడ వైద్యులు వైద్యచికిత్సలు అందించినను కోలుకోలేక మరణించాడు. స్వస్థలమైన వెల్దుర్తికి ఇతని పార్థివ దేహాన్ని తీసుకురావడంతో ఆర్యవైశ్యసంఘం నాయకులు,తెదేపా,వైకాపా నాయకులు, వ్యాపారవేత్తలు పలువురు బుధవారం అతని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైకాపా నాయకులు కంగాటిరాంమోహన్‌రెడ్డి, వెల్దుర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు కంగాటివంశీధర్‌రెడ్డి, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తమ సంతాపం తెలియ జేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. సముద్రాల కుటుంబం అంటే మండలంలోని అన్ని వర్గాల వారికి సుపరిచితం కావడంతో మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు, ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు వచ్చి కడసారి చూపు చూసుకొని వెళ్లారు. ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, సముద్రాల జనార్థన్, సముద్రాల సురేష్, ఏ.సుధాకర్, ఓంగోలుసాయి, ఏ.కిరణ్, ఏ.కళ్యాణ్, సి.కార్తీక్ పాల్గొన్నారు.

వైసీపీ న్యాయవాదుల ధర్నాలను టిడిపి ఖండ

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కర్నూలులో హైకోర్టు ఏర్పాటు కోసం వైసీపీ అనుబంధ న్యాయవాదులు చేసిన ధర్నాలను జిల్లా టిడిపి లీగల్ సెల్ తీవ్రంగా ఖండించింది. జిల్లా అధ్యక్షుడు కె.యి. జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసేట్టి శ్రీనివాసులు, టిడిపిప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ ఈ సందర్భంగా లీగల్ సెల్ అధ్యక్షుడుమాట్లాడుతూ "2019 నుంచి 2024 వరకు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు న్యాయవాదులు మౌనం ఎందుకు వహించారు?" అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసి కర్నూలులో హైకోర్టు బెంచ్ కోసం కట్టుబడి ఉన్నారని గుర్తుచేశారు. రైతులు అమరావతికి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ, వైసీపీ ప్రభుత్వం మాత్రం మూడు రాజధానుల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, పరిశ్రమలు, ఇరిగేషన్ రంగాల్లో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని టిడిపి న్యాయవాదులు విమర్శించారు. తాజా వైసీపీ ధర్నాలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప, నిజాయితీ పోరాటం కాదని వారు అన్నారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి న్యాయవాదులు, నాయకులు ఎస్ చంద్రశేఖర్ ఎల్ వి ప్రసాదు శ్రీనివాస బట్ భాస్కర్ రెడ్డి నాగమణి గణేష గోవిందు పార్టీ నాయకులు హనుమంతరావు చౌదరి సత్రం రామకృష్ణ జేమ్సు పాల్గొన్నారు.

పశువులకు తప్పనిసరిగా టీకావేయించాలి

– ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు

పగిడ్యాల, సెప్టంబరు 17, ప్రభాతవార్త : రైతులు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలనీ పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు కోరారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పాతముచ్చుమర్రి, పశువైద్యశాల, నెహ్రూ నగర్ గ్రామీణ పశువైద్యశాలలను పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. జాతీయ పశువ్యాధినియంత్రణ పథకం కింద పశువుల లోగాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పుశువులు వ్యాధి బారిన పడిన పశువులు తీవ్ర జ్వరం, నీరసం, నోటిలో చొంగ కారణం, నోరు కాలి గిట్టల మధ్య పుండ్లు తదితర లక్షణాలతో బాధపడుతుంటాయన్నారు. సకాలంలో రైతులుతమ పశువు లకు టీకాలు వేయించినచో ఈ వ్యాధిని రాకుండా నివరించవచ్చనీ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాస రావు తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ రాగసధ్య, విఎల్ఓ శ్రీనివాసులు, ఎహెఎ చరిత పాల్గొన్నారు.

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

క్రిష్ణగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : గర్భిణీస్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐ.సి.డి.యస్ సి.డి.పి.ఓ లూక్ అన్నారు.బుధవారం మండల పరిదిలోని ఆగవేళి గ్రామం లో పోషకాహార మాసోత్సవాలు ఐ.సి.డి.యస్ అదికారుల సమక్ష ంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సి.డి.పి.ఓ మాట్లాడుతూ సెప్టెంబం "17వ తేది నుంచి అక్టోబర్16 వరకు పో షకాహార మాసోత్సవాలు నిర్వహింపబడునన్నారు.మహిళలు ముఖ్యంగా గర్భిణీస్త్

విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయి

– నంద్యాలలో ఘనంగా విశ్వకర్మ జయంతోత్సవం
– బిసి సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య

నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీవిరాట్ విశ్వకర్మ వల్లే చేతి వృత్తులు అభివృద్ధి చెందాయని జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి జగ్గయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ జగ్గయ్య మాట్లాడుతూ విశ్వకర్మ వల్లే కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతివృత్తుల పరికరాలు తయారుచేశాడని, ఎన్నో దేవతా మూర్తుల విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ ఇచ్చారన్నారు. ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు చేతి వృత్తుల వారికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని, ప్రతి క్కొరు ప్రభుత్వపథకాలు సద్వినియోగం చేసుకుని లబ్ధ పొందాలన్నారు. చేతి వృత్తుల వారి సాంప్రదాయ హస్తకళా నైపుణ్యాల పెంపునకు, వారిని ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం తీసుకొచ్చిందన్నారు. ఇందులో చేతి వృత్తుల వారికి ఆర్థికసాయం అందించేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని, ఇవన్ని చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికిముందు ముఖ్యఅతిథులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ సుభాకర్, డోన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, బిసి సంక్షేమశాఖ సిబ్బంది, జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వనాయకుడు నరేంద్రుడి జన్మదినం

- రక్తదానం చేసిన అభిరుచిమధు

నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి

భారత ప్రధానమంత్రి, విశ్వనాయకుడు నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నంద్యాలజిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రక్తదానం చేసి సమాజానికి విలువైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా అభిరుచిమధు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న మహానాయకుడు నరేంద్రమోదీ పుట్టినరోజు కేవలం వేడుకలు కాదు, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని ప్రతి కార్యకర్త ఆలోచించాలని అన్నారు. మానవతసేవలో భాగంగా రక్తదానం అత్యంత పవిత్రమైన పని అన్నారు. ఒకరికిఇచ్చే రక్తం, మరొకరి ప్రాణాన్ని నిలబెట్టగలదన్నారు. అందుకే ఈ ప్రత్యేక రోజున రక్తదానం చేశానని తెలిపారు. నంద్యాల జిల్లాలో పలువురు బిజెపి కార్యకర్తలు రక్తదానశిబిరంలో పాల్గొని మానవ తాసేవకు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు డా.అభిరుచి మధును అభినందిస్తూ ఆయన ఆలోచన ప్రనతి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

ఉల్లిగడ్డలు వేలం పాటలో కొనుగోలుదారులు పాల్గొనాలి

కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

వ్యవసాయ మార్కెట్ కమిటి, కర్నూలుకు తేది: 17.09.2025న 14896 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు వచ్చినవి అందులో 8465 క్వింటాళ్ళు ఉల్లిగడ్డలు వ్యాపారస్థులు కొనుగోలు చేశారు. మిగిలిన 6431 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేయడం జరిగినది. ప్రస్తుతము మార్కెట్ యార్డు, కర్నూలు నందు మిగిలిపోయిన ఉల్లిగడ్డలు ఏమి లేవని తెలిపారు. మార్కెట్ యార్డ్ నందు తేది: 17.09.2025న మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేసిన 6431 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలలో 1500 క్వింటాళ్ళను రాష్ట్రంలోని వివిధ రైతు బజార్లకు పంపడమైనది. మిగిలిన 4931 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలకు తేది: 18.19.2025న బహిరంగ వేలము నిర్వహిఇస్తామని. ఉదయం 10.00 గంటలకు హోల్ సేల్ మరియు రీటైల్ వ్యాపారస్థులు నేరుగా పాల్గొనవలెనని తెలియజేశారు. రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయడమేమనగా, మార్క్ ఫెడ్ వారు మరియు కొనుగోలుదారులు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డల నిల్వలు ఎక్కువగా ఉన్నందున 18, 19 తేదీలలో మార్కెట్ నందు ఉల్లిగడ్డల క్రయ విక్రయాలు జరుగవని మార్కేట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వం ప్రకటించిన రూ. 1,200/ క్వింటాలు ధర కర్నూలు మరియు నంద్యాల జిల్లాలో పండించిన రైతులు మార్కెట్కు వచ్చు సమయములో ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్ ఉంటేనే మార్కెట్కు అనుమతించబడును. రైతుసోదరులు ఉల్లిగడ్డలను నిర్ణీత సమయము వరకు ఉంచి వాటిని కోసిన తరువాత ఆరబెట్టుకొని మురుగు ఉల్లిగడ్డలు ఏమియులేకుండా గ్రేడింగ్ చేసుకొని రావలెనని తెలియపారు. మార్కెట్కు వచ్చు సమయంలో ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాఫీలు వెంట తీసుకొనిరావలసినదిగా తెలియజేశారు.

మహానందీశ్వరుని సన్నిధిలో ఏఆర్ డిఎస్పీ

మహానంది, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు దంపతులు పూజలు నిర్వహించారు. బుధవారం స్వామివార్ల దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీకామేశ ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు హనుమంతు వేదమంత్రోచ్చరణమధ్యటెంపుల్ సూపరింటెండెంట్ నీలకంటేశ్వ రరాజు కండువాతో సన్మానించి స్వామివార్ల ప్రసాదాలు అందజేశారు. వారి వెంట హోంగార్డు ఇంచార్జీ గోరంట్ల, కానిస్టేబుల్ శేషన్న తదితరులున్నారు.

డియస్సీ సాధించిన పోలీసులను

సన్మానించిన సి.ఐ.

నందికొట్కూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన డియస్సీలో అత్యంత ప్రతిభ కనపరిచి ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఇద్దరు పోలీసులను రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం బుధవారం ఘనంగా సన్మానించారు. ముచ్చుమర్రి స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్.నాగమల్లయ్య, బ్రాహ్మణకొట్కూరులో పని చేస్తున్న ఎం.జ్యోతి ని సి.ఐ. శాలువలు కప్పి ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ వృత్తికి మంచి పేరు తేవాలని సూచించారు. డియస్సీలో విజయం సాధించిన వారిని పలువురు అభినందించారు.

మ్యాజిక్ పనులను

పరిశీలించిన అధికారి

ఉయ్యలవాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

మండల పరిధిలోని కొట్టుపల్లి గ్రామంలో బుధవారం మ్యాజిక్ పనులను వాటి నాణ్యత పరిమాణాన్ని ఏపీడీ సాంబశివరావు పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ కొట్టుపల్లి గ్రామంలో ఎన్నో సంవత ్సరాలుగా రోడ్లు గుంతలమయంగా మారి వర్షపు నీరు ఎక్కడికక్కడే ఉండడంచేత ప్రమాదాలకు దారితిస్తుందని అలా జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో రూ. 2.50 లక్షల నిధులతో రోడ్డుకు ఇరువైపుల వర్షపునీరుపోవడానికి కాల్వలను ఏర్పాటు చేసినట్లుఆయన తెలిపారు. ఆ పనుల ప్రాముఖ్యతను పరిశీలించడానికే ఈరోజు కొండుపల్లెకు రావడం జరిగిందని ఏపీడి సాంబశివరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీవో హరికృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

పందులు బాబోయ్.. పందులు..!

: ఎక్కడ చూసినా వరహాలే..
: విచ్చలవిడిగా పందుల స్వైర విహారం
: ఇట్లా ఉంటే రోగాలు ఎందుకు రావు సారూ..

ప్యాపిలి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

సంఘజీవిగా జీవిస్తున్న మానవునికి అడుగడుగున మూగజీవాలు ఆటంకంగా మారి ప్రాణాంతకమైన వ్యాధులను వ్యాపింప చేస్తున్నాయి. ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాలు నేడు నడిబొడ్డుగా మారాయి. గతంలో మారుమూల ప్రాంతాల్లో సంచరించే పందులు నేడు స్వాతంత్ర్యాన్ని సాధించినట్లు నడిబజారులో దర్జాగా తిరుగుతున్నాయి. పందుల వల్ల మెదడువాపు వ్యాధి వస్తుందని వైద్యులు చెప్పుతున్నారు. దీని వల్ల వరహాలను గ్రామాలకు దూరంగా తరలించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేదు. ప్యాపిలి పట్టణంలో ఎక్కడ చూసినా పందులే కనిపిస్తున్నాయని చమత్కరిస్తున్నారు. పట్టణంలో విచ్చలవిడిగా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. చివరకు పందులు మనుష్యులను తగులుతూ వెళ్లడం వల్ల కింద పడి అనేక మందికి కాళ్ళు చేతులు విరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద గుంతల నుండి నేరుగా పందులు రావడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఏ వీధిలో చూసిన పందుల బెడద అధికంగా ఉందని వాహనదారులు తెలిపారు. పందులు అడ్డం రావడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నామని వాహన దారులు వాపోతున్నారు. పందుల వల్ల సోకే డెంగ్యూ వ్యాధి ప్రబలు తున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయం. పాఠశాలలోకి నేరుగా పందులు రావడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలిపారు. పందుల యజమానులకు గ్రామ పంచాయతీ నుంచి ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ మార్పు రావడం లేదు. పందుల వల్ల చిన్నపిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. పందులు ఏకంగా పిల్లలను కొరకడానికి వస్తున్నాయని కాలనీల ప్రజలు చెప్పు తున్నారు. పందుల నివారణకు చర్యలు తీసుకోకపోతే మందు పెట్టి చంపుతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికైన గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు...

బ్యాంకింగ్ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయండి

నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలోని రైతులకు పంటరుణాలు, మహిళా గ్రూపులు, సూక్ష్మచిన్నతరహా పరిశ్రమలు, యువత ఉపాధిరంగానికి అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేయాలని జాయింటుకలెక్టరు సి.విష్ణుచరణ్ బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విసి హాలులో జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్ అధ్యక్షతన డిస్ట్రిక్ కన్సల్టెటివ్‌కమిటీ, డిస్ట్రిక్ లెవెల్ రివ్యూ కమిటీ, బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్‌బ్యాంకు రీజినల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డు డిడిఎం కార్తీక్, ఆర్‌బిఐ ఆర్‌ఎం రామకృష్ణ, కెనరా బ్యాంక్ ఆర్‌ఎం వెంకటరమణ, ఎల్‌డిఎం రవీంద్రకుమార్, డిఆర్‌డిఏపిడి శ్రీధర్‌రెడ్డి, సంక్షేమ కార్పొరేషన్ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం రూ.15,120కోట్ల వార్షిక రుణ లక్ష్యానికి గాను జూన్ 30నాటికి రూ.5,360 కోట్లు మాత్రమే సాధించామన్నారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్దేశిత త్రైమాసికాల ప్రకారం పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన పంటరుణాలు, ఎమ్ఎస్ఎంఇ, ప్రధాన మంత్రి విశ్వకర్మ, ముద్ర, గృహనిర్మాణ రుణాలు, విద్యారుణాలు, స్వయం ఉపాధికోసం స్టార్టప్, వ్యాపార రుణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని జాయింటు కలెక్టర్ సూచించారు. పంట రుణాలకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు పూచీకత్తులేకుండ రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే కౌలు రైతులకు కూడ రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రిజర్వుబ్యాంకు నిబంధనలమేరకు ప్రధానమంత్రి జన్‌ధన్, పొదుపులక్ష్మీ పాత ఖాతాలను ఆధార్‌కార్డు, ఓటరుకార్డుతో అనుసందానం చేసి ఈకెవైసి పూర్తి చేయాలని జెసి సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరైన సమయంలో చేరేందుకు బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల్లో లబ్దిదారులను చేర్చడంతో పాటు మహిళా స్వయంసహాయక సంఘాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సరళంగా పారదర్శకంగా అందించడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. పట్టదారు పాసుపుస్తకం ఇవ్వబోయినా పంటరుణాల మంజూరుకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే స్టాండప్ ఇండియా రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యం అధ్వాన్న రీతిలో ఉందని అన్ని బ్యాంకులు ముందుకు వచ్చి ఎస్‌సి, ఎస్‌టి, కొత్త మహిళా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులు మినహా 57వేల మందికి రుణాలు మంజూలు చేయాల్సి ఉందని, ఈ మేరకు సంబంధిత బ్యాంకర్లు త్వరిత గతిన రుణాల మంజూరుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నాబార్డు డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ దీర్ఘకాలిక పెట్టుబడులు, అత్యధిక దిగుబడి నిచ్చే ఉత్పాదక పంటలకు రైతులు మార్పు చెందితే సంబంధిత రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాలని సూచించారు.

నల్లమల చెంచు గిరిజనులకు అండగా.. రవాణశాఖ అధికారి

: తప్పని సరిగ్గా తమ వాహనాలకు ఇన్సురేన్సు, లైసెన్సు ఉండాలి
: పెచ్చెర్వు, కొట్టాలచెరువు గిరిజనులకు 60మందికి లైసెన్సులు
: ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు గిరిజనులకు అర్హత
: రోడ్డు ప్రమాదాలు నివారించే విదంగా వాహనాలు నడపండి
: ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ.సత్యనారాయణరెడ్డి

ఆత్మకూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:

ప్రతి అధికారిలో మానవత్వం చాటుకోని చెంచు గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించే విదంగా అండగా నిలిస్తే గిరిజన గూడెలలో నివశించే చెంచులు ఎంతో మంది అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ నేటి సమాజంలో ముందుకు వెళ్తూ ఉంటారు. మరోవైపు చెంచు గిరిజనులకు అండగా నిలిచి అర్హత ఉన్న డ్రైవర్లను గుర్తించి 60మందికి లైసెన్సులు మంజూరు చేసి చెంచు గిరిజనుల పట్ల అభిమానం చాటుకోని ప్రతిఒక్క వాహనదారుడు కష్టసుఖలను తెలుసుకోని రోడ్డు ప్రమాదాలు నివారించి వాహనదారులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు అర్హత ఉండాలనే లక్ష్యంతో ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సత్యనారాయణరెడ్డి గిరిజనుల అభివృద్ధికి అండగా నిలిచారు. బుధవారం మండల పరిధిలోని ఎస్సార్‌బిసి కాలనీలో ఎంవిఐ కార్యాలయంలో కొట్టాలచెరువు, పెచ్చెర్వు చెంచు గిరిజనులకు లైసెన్సులు మంజూరు చేసి వారితో కలసి సహాబంతి బోజనం ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. రవాణశాఖలో వాహనదారులకు అన్ని విదాలుగా మెరుగైన సేవలు అందిస్తూ అందరి ప్రేమ, ఆదారభిమానాలు పొందుతూ లైసెన్సులేని వాహనదారులను గుర్తించి శిక్షణ ఇచ్చి అలాంటివారికి మళ్లీ లైసెన్సు అవకాశం కల్పించిన అధికారి ఏ.సత్యనారాయణరెడ్డికి ప్రజలు ప్రశంస జల్లులు కురిపస్తున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రవాణశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో వాహనదారులు తప్పనిసరిగ్గా వాహనాలకు సంబందించిన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లైసెన్సు, ఇన్సురేన్సు పోలీసన్‌తో పాటు వాహన అధికారుల నిబందనలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి ప్రయాణం కొనసాగించాలన్నారు. అతివేగంతో రోడ్డు ప్రమాదాలో ప్రాణాలు కోల్పోయి

తమ జీవితాలను చీకటి జీవితాలుగా కొనసాగించరాదని వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమనిబందనలు పాటిస్తూ రవాణశాఖ అధికారుల జాగ్రత్తలు పాటించాలని వివరించారు. నల్లమలలో నివశించే చెంచు గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా వాహనదారులకు, లైసెన్సులు అందించడంపై హర్శించదగ విషయమని కొనియడారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు అందరితో సమానంగా చెంచు గిరిజన వాహనదారులకు కూడా వర్తిస్తుందని మీడియ సమక్షంలో హర్శం వ్యక్తం చేశారు.



మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఆదూరి విజయ్ కృష్ణ

ఆదోని రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

కళాశాల వయసు నుంచే ఏబీవీపీ విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా, విద్యార్థి సేవా మార్గాన్ని ఎంచుకున్న ఆయన, గత రెండు దశాబ్దాలుగా ఆదోని, కర్నూలు జిల్లాలో వివిధ క్షేత్రాలు మరియు భారతీయ జనతా పార్టీని బలపరచడంలో విశేష కృషి చేశారు. ఈ పదవి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి సిఫారసు ద్వారా, తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ మద్దతు తో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మరియు సహకార శాఖ వారు ఆదోని మార్కెట్ యార్డ్ కు వైస్ చైర్మన్ గా ఆదూరి విజయ్ కృష్ణ ను నియమించారు .2006లో ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా తన విద్యార్థి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆదూరి విజయ్ కృష్ణ, 2009, 2019లో బిజెపి అభ్యర్థుల విజయానికి పనిచేశారు. 2014లో మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసారు, బిజెపి కర్నూలు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులుగా, బిజెపి ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శి, బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి, ఆదోని రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ వంటి పదవుల్లో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. రైతుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాల్లో నిబద్ధత, యువతను సంఘటితం చేయడంలో ఆయన చేసిన కృషి విశేషంగా నిలివింది. 2024లో డాక్టర్ పార్థసారధి తో కలిసి ఆదోనిలో బిజెపి విజయానికి తన కేటాయించిన వార్డుల్లో పునాది వేసిన విజయ్ కృష్ణ, పార్టీ బలపరచడంలో విశేష గుర్తింపు పొందారు. ఆదూరి విజయ్ కృష్ణ ఎన్నిక కేవలం రాజకీయ విజయమే కాకుండా, ఆయన దీర్ఘకాలిక ఉద్యమ యాత్రకు దక్కిన గౌరవంగా భావించబడుతోంది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, రైతులకు ఊరట కలిగించే విధానాలను తీసుకొస్తామన్నారు. మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపి, అవినీతి రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు నిరంతరం పనిచేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ గా నన్ను మరియు నాతోపాటుగా నలుగురు బిజెపి నాయకులను డైరెక్టర్లుగా నియమించిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలుగుదేశం, జనసేన పార్టీ నుండి ఎంపిక కాబడిన నూతన సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి కి మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యా రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపు.

: పెద్దహరివనం ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న విద్యార్థి..
: పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు పొందిన తలారి హర్ష వర్ధన్

ఆదోని రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఆదోని మండలం, పెద్దహరివనం గ్రామానికి చెందిన తలారి హర్ష వర్ధన్ (ఎస్ ఎం ఈ) విద్యా రంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు ప్రతిష్టాత్మక "పాన్ ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు 2025" లభించింది. హైదరాబాద్‌లోని స్పెక్ట్రాపీ ఫిల్లింగ్ ది లెర్నింగ్ గ్యాప్స్ ప్రవేట్ ఎల్టిడి . సంస్థలో సబ్జెక్టు మేటర్ ఎక్స్పర్ట్ (ఎస్ ఎం ఈ)గా పనిచేస్తూ, విద్యార్థులలో నేర్చుకునే లోటుపాట్లను పూరించేందుకు వినూత్నమైన పద్ధతులు అమలు చేస్తున్నందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది. తలారి హర్ష వర్ధన్ తండ్రి తలారి నాగేంద్రప్ప (చిన్న ప్రభుత్వ ఉద్యోగి – వీఆర్వో), తల్లి తలారి జనకి. కుటుంబం నుంచి ఎల్లప్పుడూ ప్రోత్సాహం లభించిందని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా తన స్కూలు టీచర్లు ఇచ్చిన స్ఫూర్తి, అన్నయ్య కుమారస్వామి అందించిన సహకారం తన విజయానికి మూల కారణమని హర్ష వర్ధన్ అన్నారు.

విలువిద్య విభాగంలో అత్యుత్తమ ప్రతిభ

కర్నూలు విద్య, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః

మాంటిస్సోరి ఏ క్యాంపు పాఠశాలలో 8వ తరగతికి చెందిన సి పూజిత జిల్లాస్తాయి స్కూల్ గేమ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అక్టోబరు 8, 9 తేదిల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి సూ ్కల్ గేమ్స్‌కు ఎంపికయ్యారు, ఈసందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె ఎన్ వి రాజశేఖర్ విద్యార్థినిని అభినందించారు. ఈసందర ్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కర్నూలులో విలు విద్యకు పుట్టినిల్లు మాంటిస్సోరి స్కూల్ అని మరియు అర్చరీ చరిత్రలో భారతదేశంలో వేట యుద్ధం కోసం విలంబులను ఉపయోగించడంతో ప్రారంభమయిందన్నారు. భారతదేశంలో విలువిద్ య కు సంబంధించి ప్రాచీన అధారాలున్నాయని పురాణాల్లో ఇకవ్య ద్రోణాచార్య కథలు విలువిద్య ప్రాముఖ్యతను తెలియజేస్తాయన్నారు. ముఖ్యంగా దీపిక కుమారి వంటి వారు ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో నిలిచి కాంపిటేషన్‌లో పతకాలు సాధించి కొత్త చరిత్ర సృష్టిస్తున్నారన్నారు.